ఆంధ్రభూమి వివిధవ్యాసావళి

ఆదివారం 14-3-1965

ఒకేబాటా-ఒకే గమ్యం....

త్రను స్టాఫ్ నర్సుగా హైదరాబాద్ వెళ్లబోతున్నదన్న సంగతి విన్నప్పటి నుంచీ శైలజ మనస్సుకి వొక్కనిముషం గూడా శాంతిలేదు. ఆ ట్రాన్స్ఫర్ అవు చేసేందుకు ఆమె చాలా ప్రయత్నం చేసింది కాని లాభం లేకపోయింది తన మూడు సంవత్సరాల శిక్షణా పూర్వక మయిన పరిశ్రమ మూలకంగా ఆమెకా ప్రమోషన్ వచ్చింది. ప్రపంచంలో అందరూ ప్రమోషన్ పొంది సంతోషిస్తారు. ఇకదాంతోబాటు హైదరాబాదు లాంటి పెద్ద పట్టణాలకి ట్రాన్స్ఫర్ గూడా అయింది అంటే, బంగారానికి కాని అబ్బినట్లు భావించి వుప్పొంగి పోతారు. కాని శైలూకి యిదంతా యేమీ అవసరంలేదు. ఆమె కేవలం

కథానిక

మనశ్శాంతిని కోరుతుంది. వరంగల్ లో వున్న యీ మూడు సంవత్సరాల్లో వెనుకటి ఆ సంగతులను ఆమె బాధపు మర్చిపోగల్గింది. ఆ బాధ..... భయంకరమయిన ఆ బాధ.... పర్వతాలంతటి యీ మూడు సంవత్సరాలలో మరుగున పడిపోయింది. హృదయంలోనిగాయాలు మానిపోతొచ్చినవ్, తిరిగి ఆ గాయాల మీద క్రొత్త గాయాలు తగిలించుకోవటానికి తను హైదరాబాద్ పోవటం ఆమె కిష్టంలేదు.

తన యోగ్యతకీ, పరిశ్రమకీ, కర్తవ్య నిష్ఠకూ పురస్కారంగా లభించే ప్రమోషన్ను కోరకుండా, ఆమె, యిప్పుడు తను యెక్కడుందో అక్కడే మూడు సంవత్సరాలుకాదు యింకా ఆరు సంవత్సరాలు వుండమన్నా వుండడానికి యిష్టపడుతూవుంది.

కాని అది సాధ్యపడలేదు. చివరకి ఆమె వరంగల్ విడిచిపెట్టవలసిన రోజు రానేవచ్చింది. ఆరోజంతా తన గదిలో వుదాసీనంగా, పరధ్యానంగా గడిపింది. ఆక యిక్కడి పరివారాలతో తనకు సంబంధము తీరిపోతుంది. ఈఆస్పత్రి రోగులూ తోటి నర్సులూ - అందరి నుండీ తను దూరమైపోతుంది. తిరిగి తాను యిటువంటి వాతావరణంలోనే ప్రవేశిస్తుంది. కాని అక్కడ అందరూ క్రొత్త వారుంటారు. అందరూ పరాయివాళ్లు. అయినా యిక్కడ మట్టుకు తనచేయి పట్టుకుని ఆపేవాళ్లు యెవరున్నారని? ఎవరుగా వున్నంత వరకూ అందరూ తన వాళ్ళే. కాని తర్వాత యెవరు యెవరికి? కన అనుభవులతో బరువెక్కి పోతాయి అప్పుడే మనస్సులో యేదో స్వరం మెల్లగా పలుకుతుంది. "అట్లా యెందుకనుకుంటావ్? యిక్కడ వుండరు. అప్పుడు నేటి నీ యీఆదర్శం గూడా యెవరో వున్నారు కాని మూర్ఖురాలా, ప్రపంచంతోవాటు కలిసి నడవటంలోనే నీ క్షేమం వుంది, అని నీ అంతరాత్మతో కలిసి పలుకుతుంది. ఆ సమయంలో నీ పడిగిపోయిన యౌవనం అసమయంలోనే అణగారిపోయిన నీ మనస్సులోని కోరికలు, వృద్ధాప్యం వొడిలోనిద్రిస్తూ వుంటాయి ఇకఅప్పుడు నీకు ప్రాయశ్చిత్తమూ విశ్రాంతీ మూ లభ్యపడ్డ జీవితంలో యిక యేమీ మిగిలి వుండవు ఓ పిచ్చి దానా! నీవుమరాన్నే గమ్యంగా భావించి ప్రయిస్తున్నావు. ఇక జీవితాంతం మారాంలో పడి దారి తెన్నూ తెలియక తిరుగాడ పోతున్నావు"

శైలూని సాగనంపటానికి స్టేషన్కి చాలా మంది వచ్చారు. డాక్టర్ ప్రకాశ్ గూడా వారిలో వున్నాడు. ట్రెయిన్ ఆలస్యం అవటంవల్ల మెల్లిగా మెల్లిగా సెలవు తీసుకుని అందరూ తిరిగి వెళ్ళిపోయారు కాని శైలూని కదిలే వరకూ డాక్టర్ ప్రకాశ్ అతనిచెలెలు వరో షెట్టుకు అక్కడే వున్నారు. శైలు కూత కూసింది, ప్రకాశ్ మనస్సులో యేదో అనిర్వచనీయమయిన బాధ చెలరేగింది. "శైలజగారూ నన్ను మరిపోకండి. యెప్పుడయినా యేదయినా అవసరం పడితే....నిస్సంకోచంగా...." శైలూ మధ్యలోనే మాట త్రెంచివేస్తూ "మనలో మనకి సంకోచం యేవిటండీ డాక్టరుగారూ.....వరో పెళ్లిపుండనే వుంది. నేను తప్పకుండా వస్తాను. పిలుస్తావుగదూ....యేం వరో?" వరో కళ్ళు అశ్రుపూరితాలయినాయ్ గాద్గదికకంఠంనుండి మాటలు వెలువడినయ్ "శైలూ.....మే మందరం అయితే నీవు నా....." శైలు కదిలిపోయింది. చేతులు వూపుతున్నవారు వెనుకనేవుండిపోయారు వరో మాటలు అసంపూర్తిగానే వుండి పోయినయ్. డాక్టరు కళ్ళలో అశువులు మెరవడం శైలూ చూసింది. "ఎంత యిష్టంవరోకి నేనంటే ఓహ్ అందరికి నేనంటే యెంతో యిష్టం. కాని నేను? నాజీవితంలో స్థిరత్వంలేదు. పరంగా బంజారాల జీవితం నాది యివాళ యిక్కడ రేపు అక్కడ."

* * *

అంధకారాన్ని చీల్చుకుంటూ శైలు తీవ్రగతితో ముందరికి సాగిపోతూవుంది. శైలూ కళ్ళు మూసుకుని కిటికీకి తల ఆన్చి ఆలోచిస్తూ వుంది "వరో యే మంటూవుంది? మేనుంతా నీవు నా....." వరో అనేది పరిగ్గానే వుంది కాని నేను ఆమెకి యే విధంగా అర్థం అయేట్టు చెప్పను? నా మాట యెవరు నమ్ముతారు? ప్రకాశ్ అంటే నాకు చాలా యిష్టం అయినా అతన్ని నేను వివాహం చేసుకోలేను. ఎందుకంటే నామనస్సులో వొక గాఢమయిన విషాదం అలుముకొని వుంది దాని ఛాయగూడా కనీసం అతని జీవితంపై పడినా నరక తుల్యం అయిపోతుంది అతని జీవితం....నాదే వుంది? ప్రపంచంలో నేను యేకాకిని కేవలం యేకాకిని.....నా విషాదాన్ని దుఃఖాన్ని బాధని, గాయాలను వెంట తీసుకొని యిటూ అటూ తిరుగాడుతూ వుంటాను. కాని నన్ను ప్రేమించేవారిని నా వలన దుఃఖాన్ని పొందనీయలేను ఏమీ మిగిలిలేని యీ శరీరాన్నయినే అతనికి యీయగలను. కాని నా మనస్సు. మట్టుకు అతనికి యీయలేను కాని అతను నా మనస్సునే కోరతాడు అతను నా శరీరంకోసంకాదు నాఆత్మ కోసం ఆశపడిగోంటున్నాడు నా ఆత్మ ఆక్రాక్రాంతం... ప్రకాశ్ లాంటి నిశ్చలమయిన నిష్కపటమయిన వ్యక్తిపట్ల నేను విశ్వాసఘాతకురాలిని కాలేను"

ఆమె హైదరాబాదు వెళుతూవుంది. అక్కడయితే ఆ మెతన జీవితంలోని యేడు సంవత్సరాలను గడిపింది అదే హైదరాబాదు. సుఖము, దుఃఖము స్వప్నము, వాస్తవమూ- అన్నీ కలిసిన అతీతమయిన తీయని చేదుతో కూడుకున్న స్మృతులు హృదయం నిండుగా గాయాలూ తిరిగి రేకెత్తినయ్ బాధ

(మిగతా 5 వ పేజీలో)

రామకూరి ఉమాచంపక

కల్లవచ్చును. అయితే ప్రేమించటం, వివాహం చేసుకోవాలనుకోవటం కేవలం వొకే వ్యక్తిపట్ల మాత్రం జరుగుతుంది ఇట్లా యథార్థానికీ, ఆదర్శానికీమధ్య యుద్ధం జరిగేది చివరికియథార్థతవోడిపోయి అనేది "మూడు సంవత్సరాలకి పూర్వం నీవు యెట్లావుండే దానివి! ఇంత తక్కువ వ్యవధిలోనే నీవు ముసలిదానివిగా అయిపోయినావ్ అద్దంలో వొకసారి ముఖం చూసుకో నీ వెంటుకలు రెల్లబడుతున్నాయ్, అందంగా విప్పారి, యౌవనం తొంగిచూసే నీ కళ్లు, నీ వైపు చూసేవారి జీవితాలతో చెలగాటాలాడే నీ కళ్లు, యీ నాడు శుష్కములయి, జీవరహితంగాకనిపిస్తున్నాయి. నీవు నీ ఆదర్శాలనైన వర్తించటానికి సిద్ధపడ్డావు కాని నీకు యేం మిగులుతుంది? శారీరకంగానాని, మానసికంగా కాని శాంతిలేని నీవుయీ నాటకం అంతా యెందుకోసం ఆడుతున్నటు? జీవితం నాల్గునాళ్ళముచ్చట. దీనికి కొన్నాళ్లు యేకాకితనం నిన్ను

తిరుగుడు తలపులు

మానవ జీవితం విచిత్రమైనది. మానవుని మనస్తత్వం కూడా చాలా విచిత్రమైంది అందుకే దాన్ని ఒక శాస్త్రముగా పరిగణించారు. ఒక్కొక్క వ్యక్తి ప్రవర్తనలో ఒకవింత, ఒక అందం పొడగట్టుతాయి.

జీవితంలో అనేక ఒడుదుడుకులకు, శత్రుత్వాలకు కారణం వ్యక్తుల మనస్తత్వం పూర్తిగా అర్థంచేసుకోలేక పోవడమే అనేక విభేదాలతో వ్యక్తులు మిత్రులుగా కూడా బ్రతకవచ్చు. కాని సంకుచిత మానవబుద్ధి దానికి అవకాశం యివ్వదు.

మానవ జీవితంలోని వ్యాపకాలలో అనేక విషయాలతో సంబంధం కల్గుతుంది: ఒక విషయం గురించి లేదా ఒకే రంగంలో అనేక వ్యక్తులు పాటు

పోతుకూచి సాంబశివరావు

పడుతూంటారు. అప్పుడు సమష్టిగా అందరూ కలసి పనిచేయాలి. ఆ సమయంలోనే ఒక పేకాభిప్రాయానికి వచ్చిన సమయంలోనైనా రావడం అసహజం. అభిప్రాయభేధాలు చర్చించుకున్నాక, సమన్వయం కలిగించుకోవలసిన అగత్యం వుంటుంది. ఒకని అభిప్రాయం బాహాటంగా ఘాటువా చెప్పినంత మాత్రాన, అది ఇతర వ్యక్తిపై దాడిగా భావించరాదు వ్యక్తిత్వం- అభిప్రాయభేదాలు ఈ రెంటిని విడివిడిగాచూసే దృక్పథం నేటి సమాజంలో ఎంతో అవసరం ఇదే దృక్పథం ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా అనేక రంగాలలో పని చేస్తూంటుంది. రాజకీయ రంగంలో ఎవరు ఎవరికి శత్రువో ఎవరు ఎవరికి మిత్రులో. ఎప్పుడు వారు అలాగుంటారో నిర్ణయించుకోవడం కష్టం. ఈ రోజు అభిప్రాయ భేదాలతో మాటా మాటా అనుకుని, ప్రతికాముఖంగా రేపు సమయంలో ఒకరినొకరు సీదరించుకుని. మరికొన్నాళ్ళు పోయాక ఆప్యాయతతో కలిసిమెలిసి పనిచేయడంకద్దు పిల్లలు కూడ పోట్లాడుకున్నా కొన్నాళ్ళు మూతులు ముడుచుకున్నా తర్వాత గబుక్కున మళ్ళీ కలుసుకోవడం సహజంగా కనిపిస్తుంది. ఎంతో ప్రేమాభిమానాలు ఒకప్పుడు పోసుకున్న భార్యా భర్తలుకూడా అభిప్రాయభేదాలతో ప్రణయకలహాలతో వేదనలో పడిపోతారు. వ్యక్తులలో నిజమైన అభిమానాలున్నపుడు అభిప్రాయభేదాలు కాలప్రవాహంలో కొట్టుకుపోయి వ్యక్తులు సన్నిహితులుగానే వుంటారు. సహజంగా మానవుడు ఒంటరిగా బ్రతకలేడు స్నేహంకోరి సంఘంలో బ్రతకాలి అలాంటప్పుడు వ్యక్తికి ఉంటుంది అందులో ఎదురుగా సత్యం కనిపించే వ్యక్తితో, కలకాలం సత్యాన్ని వైరంగా గడపడం కష్టం. కాలం మారుతూ వ్యక్తుల దృక్పథాలలో కూడా పరిణామాలు వస్తూంటాయి. అందువల్ల అభిప్రాయభేదాలు సహజమయినా. స్నేహం గత్యంతరంలేని సంగతి

అభిప్రాయభేదాలు కూడా చాలా విచిత్రంగా ఉంటాయి. కలియని యీ

కథానిక:

మొదటి మలుపు

పైకి అంటే అశ్లీలం అవినీతి! అనక పోతే—?

ఉన్నదేదో అనేస్తున్నాను కనుక బాగుప్రాకరంగా ఉంటుంది ఉన్నది వున్నట్లు వ్రాస్తున్నాను కనుక సాహిత్యం పేరుతో కామలాలాపాల ప్రచారం చేస్తున్నానని అంటే మీరుకూడా 'ఇనియట్' చెప్పిన 'సొసైటీ'లో చేరతారు లెర్లిన్ చొక్కా చాటున చినిగిన బనీను వంటిది మన సంఘం ఈ సభలలో ఇప్పుడు. నొక్కి పెద్దమనిషి. అలా అన్పించుకునేందుకు పాకులాట అంతింతకాదు జీవితంలో వంకర విద్యార్థి దశలోనే కనుగొన్నాను అప్పటినుంచి మరపుతలవుల్లో అనాటి మలుపు గుర్తుకువస్తునే వుంది

ఒక కాలేజి విద్యార్థి గది చెబుతుంది ఎన్ని కథలైనా—

ఏమో చేదామనుకున్న ఊహాల అల్లికలు—

ఏమేమో జరిగిన సంఘటనలు—ఎన్నో సినిమా కథల సమరువేత—అన్నీ తెలుస్తాయి అతని గదిలోకి పోగానే—! అందుకు భిన్నమైనదికాదు ఆనాటి నా గది

ఆ రోజు వరకే చదువుకుంటున్నాను లక్ష్మి వచ్చింది ఆమె పనిమనిషి లక్ష్మి అంటే ఎంతో నమ్మకం నాకు నా రూము లోనుంచి ఏమీపోయేదీ కాదు ఒక్క అగ్గిపుల్ల తప్ప.

వచ్చి రెండు నిముషాలు దాటింది అలానే నిలబడివుంది అలవాటుకు విరుద్ధంగా మౌనంగా తనపని తను చేసుకుపోయే లక్ష్మి అలా నిలబడివుండడం విస్మయమన్పించింది.

"బాబూ—!"

తలయెత్తి చూచేసరికి తాను తలదించుకుంది—కొంగు మెలిపెట్టుకుంటూ.

"ఊం! ఏమిటి?"

"ఒక రూపాయి కావాలి—" అంది చెమ్మగిలిగా.

ఒకింతక ఆశ్చర్యం కలిగింది. సాధ్యమైనంతవరకు ఎప్పుడూ చిల్లరడబ్బులు అడగడం పనిమనుషులకు అలవాటు కాని. అందరి వంటిది కాదు లక్ష్మి అందుకే ఆశ్చర్యం కలిగింది.

"ఎందుకు?" అన్నాను పుస్తకంలోనే దృష్టినిల్పుకుంటూ. సమాధానం రాలేదు. కళ్ళలోకి చూచా—చెప్పకుండానే చెప్పింది ఆమెరూపం ఎందుకో భయపడుతున్నట్లు

"ఇప్పుడు డబ్బెందుకు లక్ష్మి?"

లంక వెంకటరమణ

తిరిగి అడిగాను తెల్పుకుందామన్న ఉద్దేశతతో—!

"ఒద్దులెండి—" అంటూనే కంగారుగా లోనికి వెళ్ళింది.

నిజానికి అలా ప్రశ్నించే అధికారం నాకు లేదు. కాని తెలుసుకుందామన్న ఉత్సాహమే అడిగించింది.

ఇయ్యగలిగితేయియ్యాలి—ఆలాలు అనవసరం—అన్పించింది

"తీసుకో లక్ష్మి—! అంటూ చేతిలు మీద వుంచాను

తీసుకుని అక్కడే నిలబడింది లక్ష్మి ధోరణి అర్థంకాలేదు.

"మనసులో మాట కోపం చెయ్యనంటే చెబుతా బాబూ—!" అన్నది ఎంతో 'యిది'గా అంటూనే లోనికి వెళ్ళింది. వ్యవరంలో తొట్రుపాటు కరగి వుంది.

లక్ష్మి మనస్సు, మాట తెలుసుకుంటామన్పించింది

"ఎందుకు కోపం—! ఏమిటో చెప్పు—"

మౌనం దాలింది నూ యిద్దరు మధ్యనగోడ. వాకిరీకికొంచెం పక్కగా ద్వారం. తలుపుచాటు లక్ష్మి గొణ్గేంపన్నగా మ్రోగుతున్న చప్పుడు ఏదో ఊరుతున్నట్టు గట్టి గట్టిగా పుర్పులు ఏదో ఆవేశం ఆమెలో ఉరకలువేస్తున్నట్టు గ్రహించాను చాలా యిబ్బంది ఫీలవుతున్నది వంటరిగా ఆ గదిలో—!

మరోసారి రెట్టించి అడిగాను

"వాదగ్గిర రెండూపాయిలున్నాయి మీతో సినిమా చూడాలనుంది—" గొణిగింది. టోను తగ్గించిన రేడియో ధ్వనిలావుంది ఆమె గొంతు

విస్మయచకితుడనయ్యాను

గాలికి ఒక్కసారి తెరచుకున్న కిటికీ తలుపులా కదలిపోయాయి మూతబడ్డ మనసు తలపులు. ఎంత కాలంనుంచి లక్ష్మి ఆ కోరిక పెంచుకున్నదో తెయదు

భౌతిక వాంఛలు తీరివాతీరక పోయినా ఒకటే—! భౌతికవాంఛతో మనోవాంఛ మిళితమైతే తీరలేదన్న ఆవేదన తీవ్రతరమవుతుంది అటువంటి తీవ్రత కలుగచేశాడు కలిగితే ఆ వాంఛను వెలిబుచ్చడంతో వ్యక్తిగౌరవ పరత్తులు. వ్యత్యాసం వంటివి అడ్డురావు అందుకే అడిగింది లక్ష్మి నన్ను సినిమాకు రమ్మని.

లక్ష్మి (స్త్రీ) — పనిమనిషి ఐనంతమాత్రంతో వాంఛలు ఎక్కడికి పోతాయి? ఐతే ఆ కోరికను వెలిబుచ్చడమే చిత్రంగావుంది. 'ఛీ—! ఈ పనిమనిషితోనా—' అన్పించింది ఏదో 'వెధవ సుపీరియార్టీ'— అడుపడింది. నన్ను అవమానించేటు బాధపడ్డాను కాని అంతలోనే పురాలోచనలోకి జారింది. నా వ్యక్తిత్వం ఎందుకో తెలియదు—ఏ తెగువతనమో తెలియదు-వెంటనే నమ్మతించాను సరే అన్నదే తడవుగా బంతిలోంచి గాలిపోయినట్లుగా రూసుకుపోయింది లక్ష్మి—ముఖంపైన కొంగుపేసుకుని

అంగీకరించాసేగాని ఆలోచనలతోను—భయంతోను—తర్కవితర్కాలతోను మనస్సునిండిపోయింది. గాలితో ఉబ్బినబంతిలా. సంస్కారం, సభ్యత సంప్రదాయం—అన్నిటి లోతులుతడిమి చూసింది మనస్సు

సాయంత్రం అయిదు గంటలకే వచ్చింది లక్ష్మి.

ముదురు నీలంరంగు చీర బాగా వెలిసిపోయి మెడదగ్గర చినిగిముడతలు పడ్డ ఎర్రరంగు బ్లౌజు జాకెట్టు. దానిలో దాగలేక బెట్టుపరిగా బయటపడుతూ, భయంతో బయల్వెడల దాగుతున్న సౌందర్యం. నూనెవుమి, నున్నగా దువ్వి గట్టిగా బిగి చిన సిగముడి—అందులో బంతిపూల జాసి "ప్యాచ్ వర్కు" చిత్రరువుతో తెలుపురంగులా ముఖాన పౌడరు రూపాయి కానంత ఎర్రరంగు బొట్టుతాంబూలచర్వణంలో ఎరుపెక్కిన అధరాలు వీటితో లక్ష్మి పొందర్యం వింతగా వెలిగింది. శరీరంపైన శ్రద్ధనహించరు ఆ స్థాయిస్త్రీలు—వాళ్ళకు అలంకరణ ప్రాధాన్యం కాదు

రోజూ పనిమానిగా అగుపించేలక్ష్మిలో అంత అందం ఉన్నదని గుర్తించింది ఆ రోజునే—ఏమైనా లక్ష్మి చేసుకున్న అలంకరణ ఎబ్బెట్టుగా ఉంది.

నన్ను చూసి సిగ్గుపడింది. అది సహజమే కాని విలక్షణంగా ఆరిగింది అంతా—! అదే ప్రత్యేకత.

మనస్తత్వపు లోతులు తడిమి చూడడం 'హాబీ'గా చేసుకున్న నాకు ఆమె ఒక ఆబ్జక్టు అయింది.

"బాగున్నావు లక్ష్మీ!" అన్నాను, సిగ్గుతో గుజగుజలు పోయింది

"నేను చేసేది తప్పా బాబూ?"

అన్నది. కొరడా చరచినటన్పించింది లక్ష్మిది ఎంత సంస్కార హృదయం! ఎంత ఆత్మవిమర్శన!! చేసేది నీచమే కనుక సమాధానం చెప్పలేకపోయాను ఆత్మవిమర్శన చేసుకునేటంత సంస్కార హృదయంలేదు నాకు. అందుకే ఆ ప్రశ్న విమరుకలిగించింది.

"ఈ అనుమానం ఎందుకు కలిగింది నీకు?" అన్నాను విసుగ్గా. అవును—ఆత్మవిమర్శనకు చోటు యివ్వకుండా గుడ్డిగా నావంటి వాళ్ళు ప్రవర్తిస్తూవుంటారు కనుకనే ఇటువంటి కథలు తయారవుతాయి.

లక్ష్మి రాకతో సినిమా ఎలా చూడాలా అన్న సమస్య ఎదురైంది. సభ్యంగా వుండిపోయాను.

"టయాం అవుతోంది—" గొణిగింది. నా సంకోచాత్మ మెలికపడింది, అంతా ఆమె ప్రోద్బలమే—!

ముఖం కడుక్కునివచ్చేసరికి కుర్చీలో కూర్చుని అద్దంలో అందం చూసుకుంటున్నది. చూడగానే వొళ్ళుమండిపోయింది. ఎంత అధికారం! అవమానించినంత బాధపడాను. అదైనా ఒక్కసారిగా!

"అందంగా ఉన్నావు లక్ష్మి!" ముందే నిరయించుకున్న పలకరింపు కనుక ఆమె అంతర్యాన్ని కుదిపేసేట్టు అన్నాను,

సిగ్గుతో మెలికలు తిరిగిపోయింది.

వలపు—కామం—రెండూ వ్యక్తికి గల గౌరవ ప్రపత్తులను చంపుతాయి. వలపు వైపు తిరిగే మొదటి మలుపులో నా 'డిగ్నిటీ'ని లక్ష్మి చంపేసింది.

"ఈ కోక బాగుందా?" అన్నది ఎంతో మురిపెంగా.

ఆమె ధోరణి అంతా వెలితిగా వుంది.

"అలా కూర్చుంటే ఎట్లా?-సైనుంటే!" అన్నాను అసహ్యాన్ని కక్కుతూ—!

"అయితే అవుద్ది — నేకండు పోతే పోచాం ఉపారుగా కూపేవు...." అంది అలవోకగా నవ్వుతూ.

ఛీ—! ఇంత నీచమైందా—అనిపించింది. బాబా లక్ష్మి అన్నది కూడా సమంజసంగా వుంది. రెండవ అటుకు పోవడం నాకెంతో శ్రేయస్కరం మనస్ఫూర్తిగా వొప్పుకున్నాను. బాబా లక్ష్మితో గదిలో వుండడం మంచిది కాదు.

"బట్టలు ఆడున్నాయి కట్టుకోండి—" నాచీ బ్లూ పాంటు — ఎర్రరంగు స్లాక్సు-బనీయను—అండరువేర్—అన్నీ వున్నాయి. చూడగానే నవ్వువచ్చింది.

"ఈ మాచింగు ఏమిటి?" అన్నాను ఇంగ్లీషులో నవ్వుతూ.

"ఎంటో అర్థం కావడంలేదు—"

"ఈ రంగులు కట్టుకోరు—"అన్నాను తేలికగా.

వింతగా చూసింది కొన్ని క్షణాలు

(మిగతా 4వ పేజీలో)

స్వర మాధుర్యంలో నవ పరిమళాలు

Sharp JHANKAR

షార్ప్ ఝంకార్

ట్రాన్సిస్టర్లు, రేడియోలు, రేడియోగ్రాములు



హయకావా ఎలెక్ట్రిక్ కం., జపాను వారి సాంకేతిక సహాయంతో నిర్మితము

పశ్చిమ రక్షిత మండలాలకు డిస్ట్రిబ్యూటర్లు.

ఇండియన్ ప్లాస్టిక్స్ లిమిటెడ్, లోటస్ హౌస్, 38-ఎ మెరైన్ లైన్స్, బొంబాయి-1

సూపర్-మిన్‌డిఫ్‌తో

పాలకేంద్రాల ద్వారా మీ లాభాలను పెంపొందించు కొనండి

పశువుల కొరకు కేంద్రీకరింపబడిన, పుష్టినొసగే ఖనిజ ఆహార పదార్థము



సూపర్-మిన్‌డిఫ్ పశువులు ఎక్కువ పాలు యీనేలా చేస్తుంది. పాల మధ్యకాలము తక్కువ అయ్యేలా చేస్తుంది.
సూపర్-మిన్‌డిఫ్ రోగాలను, క్రిమికీటకాలను ప్రతిఘటించే శక్తిని పెంపొందిస్తుంది.
సూపర్-మిన్‌డిఫ్ ఎముకలను దృఢపరుస్తుంది.
సూపర్-మిన్‌డిఫ్ పాల ఉత్పత్తిని అత్యధికంగా పెంపొందిస్తుంది.
భారత దేశమంతటా మందుల కెమిస్టుల వద్ద 1, 10 మరియు 50 కిలోగ్రాముల పేకెట్లలో లభిస్తుంది.
తదితర వివరాలకు తక్రింది వారికి వ్రాయండి:

Boots బూట్స్ ప్యూర్ డ్రగ్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు 17, వర్లీ రోడ్, బొంబాయి-1. (బి.ఆర్.)

NAS 5333a

ఈవారం గ్రహబలం

14-3-1965 మొదలు 20-3-1965 వరకు

రచన:- దీక్షిత్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ, చిక్కడపల్లి హైదరాబాద్ - 20.

మేషం

(అశ్వని భరణి కృత్తిక 1)

మీరు చేసే ప్రయత్నాలకు అనుకూలమైన పరిస్థితులు ఈవారపు వ్యవహార భాగంలోగాని కలుగక పోవచ్చు. ప్రథమార్థ భాగంలో మీ ఆరోగ్యం కొలదిగా దెబ్బతింటుంది. కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా వేయబడటమూ జరుగవచ్చును. మొదటి మూడు రోజులలో యంత్ర పరికరాల వల్ల మీ శరీరానికి హాని కలుగకుండా జాగ్రత్త పడవలసిన అవసరం ఉంది. మీ ఆర్థిక పరిస్థితి యీ వారంలో మీ కంతగా సంతృప్తి నీయజాలదు. అయినప్పటికి యీ విషయంలో ఎక్కువ యిబ్బందులపాలు కావాల్సిన అవసరం ఉండదు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో ఏవో చిక్కు పరిస్థితులు ఏర్పడి మీ మనస్సుకు కొలదిగా ఆందోళన కలిగించే వీలున్నది. స్పెక్యులేషన్ ఏమాత్రము శుభదాయకంకాదు. మీ కుటుంబ వాతావరణం కూడా మీకీ వారంలో ప్రశాంతిని కలిగించలేక పోవచ్చును. ఏ విషయంలోనూ తొందర పడకుండా ఉండే కొద్దీ పడకుండా మెలగ గలిగితే మీకేమీ చెప్పుకోవ దగినంత చెడు జరుగదు.

వృషభం

(కృత్తిక 2, 3, 4 రోహిణి, మృగశిర 1 2)

మీరు ఆశించిన దానికంటె ఎక్కువ మొత్తాలలో మీచేతికి ఈవారంలోడబ్బు అందగల వీలున్నది. ఈ విషయంలో ఈ వారంలోని మొదటి రెండు రోజులు మీకు చాలా సంతృప్తిని, ఆనందాన్ని సాధించి పెట్టగలవు. మీ వృత్తి వ్యాపారాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ విశేషమైన లాభాలు మూటిలో జరుగుతున్నాయి. ఉద్యోగస్థులకు ఉన్నతాధికారాలు అభించగల వీలున్నది ఈవారంలో మీరు చేసే ఏ ప్రయత్నమూ విఫలం కాదనే చెప్పవచ్చును. కొంతి కాలాలుగా మీకు సంబంధించిన అన్ని రంగాలలోనూ మీరు ఎదుర్కొంటున్న వ్యతిరేకత క్రమక్రమంగా దూరమై మీకు ఘనవిజయాన్ని సాధించి పెడుతుంది సమాజంలో మీస్థాయి ప్రతిష్ఠలు గానూ వృద్ధి చెందుతుందని చెప్పటంలో సందేహం లేదు మీ ఆరోగ్యం చాలా బాగుండటమే కాక మీ కుటుంబ వాతావరణం కూడా మీకు ఎంతో హాయిని కూర్చేదిగా ఉంటుంది ద్వితీయార్థ భాగంలో మీరు మీ బంధు మిత్రులతో కొలదిగా తగాదాపడే వీలు లేకపోలేదు.

మిథునం

(మృగశిర 3 4 ఆర్ద్ర, పునర్వసు 1 2 3)

అంతకాలమూ నిరుద్యోగులై ఉన్నవారు తమకు తగిన ఉద్యోగాలనుగాని వృత్తులనుగాని చేపట్టగలుగుతారు ఉద్యోగస్థులు తమ శాంతస్వభావంవల్ల తమ ఉన్నతాధికారులను మెప్పించి అనేక విధాల లాభాలను పొందగలరు ఉన్నతాధికారాలలో నియోగింపబడే అవకాశం కూడా ఉన్నది. ఆర్థిక విషయాలు మీమనస్సుకు చాలా సంతృప్తిని కలిగించగలవు. మీ వృత్తులు వ్యాపారాలూ, స్పెక్యులేషన్ ఉపకి లాభదాయకం కాగలవు ఈ సంవత్సరంలో మీకు చాలా అనుకూలత కనుపించే వారాలలో యిది ఒక్కటి అని నిర్ధారణగా చెప్పవచ్చును. పరిస్థితులు హటాత్తుగా మీకు అనుకూలంగా మారిపోయి మీ ఆశయాలు నెరవేరే వీలున్నది. మీ కుటుంబ వాతావరణం ఎంతో ఆనందాన్ని మీకందించగలుగుతుంది సర్వాన్నిష్టపరికి తగులుగుతుంది మీ యొక్క ప్రజ్ఞను, అధ్యయనాన్ని మెచ్చుకొనేవారు చాలా మంది ఉండటమూ, మీ బంధుమిత్రులు, మీ కుటుంబములోని వ్యక్తులు మీకు తమ పూర్తి సహకారాన్ని అందింపజేయటమూ మీకు ఎంతో హాయిని చేకూర్చగలుగుతాయి

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి ఆశ్లేష)

మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలకు సంబంధించిన విషయాలలో మీరు ఎంతో అప్రమత్తులై వ్యవహరించటం వలన గతి తప్పిపోయి నష్టపడే పరిస్థితి లేక పరిస్థితులను ఎదుర్కొనకుండా తప్పుకోగలరు చెప్పాలి ఉంది కాని మీరేవో గొప్ప యిబ్బందుల పాలవుతామని భయపడి నిష్ప్రయోజకులు చెందటం ఏమంత యోగ్యం కాకపోయినా ఈ వారంలో మీ ఆర్థిక పరిస్థితి కూడా మీకు తగినంత సంతృప్తిని కలిగించలేకపోవచ్చు కాని ఈ విషయంలో మీరు యిబ్బందులపాలు కావాల్సిన అవసరం మాత్రం ఉండదు స్పెక్యులేషన్ ఈ వారంలో యోగదాయకం కాకపోవచ్చు మీ ఆరోగ్యం మీ కుటుంబములోని వ్యక్తుల ఆరోగ్యం కొంత ఆందోళనను కలిగించవచ్చు. ఏ కారణం చేతనయినా మీ దగ్గర బంధువులు మీకు తాత్కాలికంగా దూరం కావచ్చు. క్రమక్రమంగా పరిస్థితులన్నీ చాటంతట అవే సర్దుకొనిపోయి మీకు ప్రశాంతిని కలిగించగలుగుతాయి.

తుల

(చిత్త 3 4 స్వాతి, విశాఖ 1 2 3)

మీ ప్రయత్నం అంతగా లేకుండానే మీ వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలో మీకు ఘనవిజయం కలిగే వీలున్నది. ఈ వారంలో మీ ఆర్థికపరిస్థితి మీకు చాలా సంతృప్తినీయగలుగుతుంది మీకు సంబంధించిన అన్నిరంగాలలోనూ మీకు అనుకూలమైన వాతావరణం అభించటంచేత మీరు అనేక విధాల లాభాన్ని పొందగలుగుతారు. కోర్టు విషయాలలోనూ స్పెక్యులేషన్‌లోనూ విజయం మీదే అవుతుంది. ఈ వారంలోని మొదటి సగభాగంలోనే మీకు అనందాన్ని కలిగించే అవకాశాలు అనేకమైన జరుగగల వీలున్నది. మీ ఆరోగ్యం చాలా సంతృప్తికరంగా ఉంటూ మీకు అన్నివిధాలైన ఆనందాన్ని అందింపజేయగలుగుతుంది. మీ కుటుంబ వాతావరణము మీరు ఆశించిన దానికంటే ఎక్కువ సంతృప్తిని మీకు అభించేయగలుగుతుందనటంలో సందేహం లేదు. మీ బంధుమిత్రులు, మీ కుటుంబములోని వ్యక్తులూ, మీయొక్క మంచి ప్రవర్తనను, మీ చేష్టితవాన్ని ఎంతగానో మెచ్చుకుంటూ మీకు సంబంధించిన అన్నివిషయాలలోనూ తమ సహకారాన్ని అందించేయగలుగుతారు. రెండవ సగభాగంలో అధిక ధనవ్యయం మాటింపబడుతోంది.

వృశ్చికం

(విశాఖ 4 అనూరాధ జ్యేష్ఠ)

మీకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉందనే నమ్మకం మీ మనస్సులో దృఢంగా కలగటం వల్ల మీరీవారంలో ఎంతో సంతృప్తిని అనుభవించ గలుగుతారు. మీకు సంబంధించిన అన్ని కార్యక్రమాలలోనూ ఏ తొలగిన్నా లేదా అభివృద్ధి మాటింపబడుతూనే ఉంటుంది కాని ఈ వారంలో ఎక్కువగా అభివృద్ధి ఏమాత్రమూ కలగకపోయినా మీ వృత్తి వ్యాపారాలలో స్పెక్యులేషన్‌లో గొప్పది నిలకడ అవకాశం కలిగే అవకాశం ప్రస్తుతంలో ఉంటుంది. మీ ఆరోగ్యం సంతృప్తికరంగానే ఉంటుంది. కాని మీ కుటుంబంలోని వ్యక్తుల ఆరోగ్యం లోపం కలగటంవల్ల మీమనస్సుకు విశ్రాంతి కొరవడగలదు పొట్టిమైనంత వరకూ ఎప్పుడూ తొందరపడకుండా ఉండటమే మీకు క్షేమకరం. తత్ఫలితంగా తప్పించుకొని మెలగటం శుభదాయకం.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

మీ కుటుంబ వాతావరణ మీరెంతో సౌఖ్యాన్ని కలిగించ గలదిగా ఉంటుంది కనటంలో సందేహం లేదు మీ బంధుమిత్రులు మీకు అనేక విధాల సహాయపడుతూ మీలో ఉత్సాహాన్ని నింపగలుగుతారు ఈ వారపు ప్రథమార్థ భాగంలో మీరు తలపెట్టిన కార్యక్రమాలలో తగినంత అనుకూల ఫలితాలు కలుగక పోయినా స్థితి యీ భాగంలో మీకు తప్పక విజయం లభించుతుంది. ఆర్థికవిషయాలలో ప్రత్యేకంగా చెప్పుకొనదగినవి యిమ్మంది లేవు మీ ఉండవు ఈ వారంలో డబ్బు ఏమాత్రమూ నిలవ చేసుకొనలేక పోవచ్చును పైపెచ్చు కొన్ని ముఖ్యమైన పరాల కోసం మీ పరిచయస్థులనుండి డబ్బును చేబదులుగా తీసుకోవటం కూడా జరుగవచ్చును. కాని వారాంతానికి మరల మీ ఆర్థిక పరిస్థితి మీకు సంతృప్తి కలిగించ గలదిగా తయారవుతుంది. స్పెక్యులేషన్‌లో సామాన్య విజయం మాత్రమే సూచింపబడుతోంది. మీ వృత్తి, వ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన పురోగతి సూచింపబడక పోయినా మీరు దిగులు చెందవలసిన అవసరం లేదు. కాలక్రమేణా మీరు అభివృద్ధి సాధించ గలుగుతారు మీ ఆరోగ్యం ఈ వారంలో సంతృప్తికరంగానే ఉంటుంది

మకరం

(ఉత్తరాషాఢ 2 3 4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

మీ వృత్తివ్యాపార ఉద్యోగాలకిత్యాలు మీకు అభించే ధనాదాయం మీకు సంతృప్తిని కలిగించక పోవటంచేత వీటిలో మార్పు కోసం మీరు తీవ్రంగా వాంఛిస్తూ ప్రయత్నిస్తూ ఉండవచ్చును. మీ ఆశయాలు కొలదికాలంలో కార్యరూపం దాల్చే వీలులేకపోలేదు. కాని ప్రస్తుత పరిస్థితులు మీకంత అనుకూలంగా ఉండక పోవటంచేత మీరు నిరుత్సాహం తోకాలం గడపటం జరగవచ్చు. దీనికితోడు మీ ఆరోగ్యంలో కూడా కొలది లోపం కలుగటంవల్ల మీ మనస్సు దిగులుతోను, చిరాకుతోనూ నిండుఉండటం జరుగవచ్చు కాని నిరుత్సాహపడటంవల్ల మీరు ఏపనీ పాడించలేరని గ్రహించండి ఆత్మస్థయిర్యంతో ముందుకు సాగుతూ వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవటం వల్లనే జీవితంలో విజయం సాధించబడుతుందని తెలుసుకోండి. మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీకు సామాన్యమైన సంతృప్తినిమాత్రమే మీకు అందజేయగలుగుతుంది. మొదటి రోజూ చివరిరోజూ మీకు అన్నివిధాలా అనుకూలమైన వాతావరణాన్ని సమకూర్చుటకు మంచిది. మీ ఆరోగ్యం పోవచ్చును అయినా సవిధంగానూ మీరు అసంతృప్తిపాలు కావలసిన అవసరం మాత్రం ఉండదు మీ వ్యాపారవంబంధమైన ఈ వారంలో ప్రయాణం చేయవలసి ఉండటమూ దానివల్ల మీకు ఏదో విధంగా లాభం సూచింపబడటమూ జరుగగలదు. ఉద్యోగాలు యథాతథంగా సాగిపోతూనే ఉంటాయి. మీ బంధుమిత్రులు మీకు అన్నివిధాలా సహకరించగలరు. మీ కుటుంబ వాతావరణం మీకు ఉత్సాహాన్ని కలించేదిగానే ఉంటుంది కాని మీరు మీ ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త వహించక తప్పదు

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

మీ కుటుంబ వాతావరణ మీరెంతో సౌఖ్యాన్ని కలిగించ గలదిగా ఉంటుంది కనటంలో సందేహం లేదు మీ బంధుమిత్రులు మీకు అనేక విధాల సహాయపడుతూ మీలో ఉత్సాహాన్ని నింపగలుగుతారు ఈ వారపు ప్రథమార్థ భాగంలో మీరు తలపెట్టిన కార్యక్రమాలలో తగినంత అనుకూల ఫలితాలు కలుగక పోయినా స్థితి యీ భాగంలో మీకు తప్పక విజయం లభించుతుంది. ఆర్థికవిషయాలలో ప్రత్యేకంగా చెప్పుకొనదగినవి యిమ్మంది లేవు మీ ఉండవు ఈ వారంలో డబ్బు ఏమాత్రమూ నిలవ చేసుకొనలేక పోవచ్చును పైపెచ్చు కొన్ని ముఖ్యమైన పరాల కోసం మీ పరిచయస్థులనుండి డబ్బును చేబదులుగా తీసుకోవటం కూడా జరుగవచ్చును. కాని వారాంతానికి మరల మీ ఆర్థిక పరిస్థితి మీకు సంతృప్తి కలిగించ గలదిగా తయారవుతుంది. స్పెక్యులేషన్‌లో సామాన్య విజయం మాత్రమే సూచింపబడుతోంది. మీ వృత్తి, వ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన పురోగతి సూచింపబడక పోయినా మీరు దిగులు చెందవలసిన అవసరం లేదు. కాలక్రమేణా మీరు అభివృద్ధి సాధించ గలుగుతారు మీ ఆరోగ్యం ఈ వారంలో సంతృప్తికరంగానే ఉంటుంది

మకరం

(ఉత్తరాషాఢ 2 3 4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

మీ వృత్తివ్యాపార ఉద్యోగాలకిత్యాలు మీకు అభించే ధనాదాయం మీకు సంతృప్తిని కలిగించక పోవటంచేత వీటిలో మార్పు కోసం మీరు తీవ్రంగా వాంఛిస్తూ ప్రయత్నిస్తూ ఉండవచ్చును. మీ ఆశయాలు కొలదికాలంలో కార్యరూపం దాల్చే వీలులేకపోలేదు. కాని ప్రస్తుత పరిస్థితులు మీకంత అనుకూలంగా ఉండక పోవటంచేత మీరు నిరుత్సాహంతో కాలం గడపటం జరగవచ్చు. దీనికితోడు మీ ఆరోగ్యంలో కూడా కొలది లోపం కలుగటంవల్ల మీ మనస్సు దిగులుతోను, చిరాకుతోనూ నిండుఉండటం జరుగవచ్చు కాని నిరుత్సాహపడటంవల్ల మీరు ఏపనీ పాడించలేరని గ్రహించండి ఆత్మస్థయిర్యంతో ముందుకు సాగుతూ వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవటం వల్లనే జీవితంలో విజయం సాధించబడుతుందని తెలుసుకోండి. మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీకు సామాన్యమైన సంతృప్తినిమాత్రమే మీకు అందజేయగలుగుతుంది. మొదటి రోజూ చివరిరోజూ మీకు అన్నివిధాలా అనుకూలమైన వాతావరణాన్ని సమకూర్చుటకు మంచిది. మీ ఆరోగ్యం సంతృప్తికరంగానే ఉంటుంది. కాని మీ కుటుంబంలోని వ్యక్తుల ఆరోగ్యం లోపం కలగటంవల్ల మీమనస్సుకు విశ్రాంతి కొరవడగలదు పొట్టిమైనంత వరకూ ఎప్పుడూ తొందరపడకుండా ఉండటమే మీకు క్షేమకరం. తత్ఫలితంగా తప్పించుకొని మెలగటం శుభదాయకం.

మొదటి మలుపు

(శివ పేజీ తరువాయి)

కట్టుకోకపోతే అన్నాన్ని యెందుకు అన్నట్లు.

"వాకు బాగున్నాయి—" అంది.

ఆ రంగులు బాగున్నాయని అనక ముందుపే తెలిసింది- నిజానికి ఆమె అలంకరణ బాగుండలేదు.

"తెల్లరంగు జాకెట్టు లేదూ—!"

"ఉంది—కాని చిట్కుచి కాదు...." అన్నది.

ఐనా అదేబాగుంటుంది అన్నాను పెట్టుకోంచి పైటుప్లాకు తిప్తూ

"అతే యిప్పుడే కట్టుకొన్నా-"

"తెల్లచీర లేదూ-"

"లేదు- తుకోకమీద తెల్లజాకెట్టు బాగుంటుంది. రంగుపాంటు మీద తెల్లచొక్కా లాగా" అందివన్నను తనివి తీరా మింగేసే చూపులతో

లక్ష్మి డబ్బులు మార్చుకునే టందుకు వెళ్ళి ది. భవిష్యత్తులో ఎటువంటప్రేమా దానిని ఎదుర్కొనవలసివస్తోందో అన్న భయం క్షణంమాత్రం విప్పు రవ్వలా పట్టింది కాని పేదలహీనత ఇంత స్థితికి తెచ్చిందో అదేబలహీనతబలవంతుడుగా మార్చింది.

లక్ష్మినిజంగా అందంగా వుంటుంది. కొన్ని నియమాలను నిర్ణయించుకొనియ మాలకుఅనుగుణ్యంగవుంటేసేఆయువతి అందమైనదిఅన్నాఅందంగాసేపంటుంది మట్టికొట్టుకున్న మాడిన్యాంపంటలక్ష్మిని పొందడానికి ఎందరెందరుశ్ళంగళభంగం పొందారో బాగా తెలుసు తనంతతాను వలచి వచ్చింది అదృష్టంగానే భావించాను

ఎంతసేపు గడిచిందో కాలం లక్ష్మి వచ్చింది.

ఈమారు కొత్తగా అందాన్ని వెలార్చుతూ వచ్చింది. చెంతకుకూలేదు అంత దూరంలో వుంది కబంధుడి చేతులు వుంటేకా అనిపించింది. నాలో వలపు గింతు చెయ్యగా లేకపోతే చాలాను.

"ఛీ!పాడు" సిగ్గుతో తలప్రక్కకు తిప్పుకొని అంది అక్కడే నిలబడి కాలి వెళ్ళను నేలకు రాస్తూ చిప్పు కుమన్నది - ఎందుకు వచ్చిందో అడిగేసు గ్రహించిన తర్వాత ఛీ-! అనడంతో నన్ను గాడిద నే పిన ట్లు భావించాను నీకోపం కాక పోతే మరెందుకింతశ్శ్రమ అనుకుని నాఆస్థానాన్ని తన రెండు చేతులతో అందుకుంటుందను కున్నాను "లక్ష్మి.... అంటూఆమెను సమీపించాను "అడ సేపుండండి....." అంది తల ఎత్తకుండానే మరి యింకేమి మాట్లాడలేదు తెలియదు మాట్లాడ కుండా వుండలేక పోయాను

"నీకు వుపుడరు కాను కోవడం కుదురలేదు...." ఆశ్చర్యంగా చూసింది నావంక

"నీల్లచిమకలు వడ్డబూడిద గుమ్మడి కాయలాఅదేమిటినీముఖం...." అన్నాను ముద్దుగా- పళ్ళు కిరించి ముక్కు చిట్టిస్తు సమాధానం కాలేదు-

"నేను కాస్తామముఖంతడుక్కుకా" అన్నాను సోపు చేముకు వచ్చింది.

ఆమెకు కీర్తము పులిమాను- వపుడరు రాపాను

"ఈకాస్మాటిక్సు ఉప యోగించడం ఎంత అర్టు అనుకున్నావు" అన్నాను దెక్కొళ్ళపై ఫేసు వపుడరు అద్దుతూ-

అర్థంకాలేదుఆమెకు అర్థనిమీలితంగా కళ్ళు మూసుకుంది. ఆమె స్వర్గాను భూతితో చలంగారి సరాల జాధఉధృతమైంది నాలో- అందుకే అదేపనిగా యిదిగా చెక్కొళ్ళు పుక్కిలించానుమెడపైన పడిన వపుడరును ముందు నుంచే సరిశేసాను

మానవత్వంలో మున్నిత్తంగా కాక్కున్న పశుత్వం విజృంభించటో యింది అనుకోకుండా దృష్టి ఎదుటవున్న పడుకొండంలవాడి ఫొటోపైన పడింది. ఎంతతప్పు అని మందలిస్తున్నట్లు అనిపించింది భగవంతుని సన్నిధిలో యింత పాపమా అన్న ఆలోచనకలిగింది. భటంచ లేక పోయాను.

ఫొటోతిప్పి గోడకు తగిలించాను నీవు చిస్తున్నదంతా చూస్తూనే వున్నాంలే-!అంటున్నట్లుఅలమారులోని పుస్తకాలు బ్లాక్ మెయిల్ చేసాయి.

గాలిజానవానీటినుండి దరెకరటాలులా వస్తు లక్ష్మి శరీరపుప్పళ్ళాగుభూతి ఏదో మకము కొంత పంతోషముఅన్నిటికన్న భయము కలిగింది

లక్ష్మి తుమిరున మారెవ్వరి వద్దనైనా వుండదన్న నమ్మకం ఏమిటి? ఆ వస్తువంతోచం కప్పలా గెంతింది ఆపనకోచం, అంతఉద్యోగంలో విశారం కలుగజేసింది పొంగుతున్న పాల్లో నీళ్ళుచల్లినట్టుగా గోపీచంద్ గారి పీఠాధామాలాపుకు స్త్రీపైకలిగే విరక్తి భావం కలిగింది

యుద్ధానంతర వర్గాంతత కలిగిం వాలో- ఒడుదుడుకులు లేని జీవ సాగరంలా వుంది మనస్సు ఏదో ఇప్పుడు బయటకు వస్తేపాను

తొట్రుపడ్డ మనస్సు నిలకడ పడిన తరిగి లోపలకు వెళ్ళిపోయామఆశ్చర్యం లక్ష్మి అక్కడ అటూ ఇటూ నిలబడివుంటవాలో కలిగినపరిణామంఅమెలోకూడ కలిగి అక్కడనుంచి వెళ్ళి పోమందా కున్నాను కాని విరుద్ధంగా అక్కడే నిలబడి తలవంచుకుని చీరకొంగు మెలిపెడుతున్నది.

"ఇక మకం యిక్కడ ఉండకూడదు లక్ష్మి-"

"ఎకేతంచేదాం" మౌనం తొలగగా కదలిన మాటలవి నామాటలకు చేతలకు ఏదో అయిష్టతఆమె కళ్ళలోకన్పించింది అప్పుడప్పుడు వుంది నేను ఆమెకు కలిగించిన వెలితి అప్పుడప్పుడు నాకు విసాలి అన్పించింది నిజంగా సమనిపమాధాం చెప్పాలో తోచలేదు.

"వెళ్లకి గాపెట్టుకోవాలంటారు,

... తొట్టి పట్టిన దుఃఖం గొంతు కడ వీలుకు వచ్చింది. ఆపైవవాక్యంపూర్తి చెయ్యలేక పోయింది

నాపర్శ్నకు యింత దారుణమైన ఫలితం వుంటుందనిఅనుకోలేదుసామీ వర్గంలో ఒక యువతి అందినా నచ్చిన వయువతి పంపించడంతో హృదయం మెలిపడు తున్నటు అనిపించింది.

"ఎందుకు లక్ష్మి? ఊరికే అన్నాను వడవకు" అన్నాను నడుము చుట్టూ చెయ్యివేస్తూ

"అయితే మీఅనుమానం పోతదా?"

స్తబ్ధుగావున్న స్థితిలో వెనుకనుంచి ఒకాయన పేల్చిగాటు అనిపించింది ఆ పర్శ్నతో చదువుకుని బిరబిగ విద్యార్థులలో పండేహానివృత్తికి వలసిన హృదయం కావలసిన సంస్కారం కన్నడటం లేదు ఈరోజుల్లో ఆ విషయంలో లక్ష్మిచాలా భాగ్యవంతురాలు కాబట్టగా లేని విధంగా మాట్లాడే తీరు భరించలేక పోయాను హాఫ్ జారీలోకొట్టినబంతిలా ఉంటాయి. ఆమె మాటలు సమాధానం ఏమీచెప్పలేకపోయాను అయినాహొరణి మార్చడం అవసరంగా భావించాను.

"నేనంటే నీకెందుకు అంత యిది లక్ష్మి?" అన్నాను మరింతగా పొదివి పట్టుకుని

సమాధానం రాలేదు నన్ను డిగితే మాత్రం ఏమని చెప్పగలను? అందులో స్త్రీఅటువంటి పర్శ్నలకు సమాధానం త్వరగా చెపుతుందా-!

తిరిగి అడిగాను.

"నాకు తెలియదు అయినా అందరి లాటి పోళ్ళు కారు మీరు-" అన్నది సిగుతో ముఖం చేతులలోకప్పుకుంటూ లక్ష్మి సమాధానం ఎంతో ఆలోచనను రేపింది.

నాలోప్రత్యేకత ఏమిటి?

అందరు ఎలాటి వాళ్ళు?

అందరు అంటే ఎవరు?

వారితోలక్ష్మికి పరిచయంఎటువంటిది వెంటనే కలిగిన ప్రశ్నలని అడిగితే పూర్వపు పర్శమాధాన్ని ఎదుర్కొనడం తధ్యం దుఃఖానికి ప్రశ్నార్థాన్నియంగా కొంతకాలంగుతుందిస్త్రీలలోఆపరిస్థితిలో ఎంత దారుణ మైనా జరుగ వచ్చును. అభయంతోనే అనుమానాలను అణచుకున్నాను.

"అంటే.... అర్థం కాలేదు—"

"అర్థంచదరికంటే మీరే మంచోళ్ళు." అన్నది గడ్డం ఎడమ మోచాలు మీద పంచి కుడిచూపుడు వేలుతో నేలమీద వ్రాస్తూ కలవంచుకుని.

"వాళ్ళెవరు-?" ప్రత్యేక ప్రయత్నం లేకుండానే అసలు ప్రశ్న వేసాను.

"ఆ పల్లెటోళ్ళ సంగతి యిప్పుడెందుకు లెండి-!"

ఆ జెట్టుసరి చిరాకు కలిగించింది

"చెప్పేతప్పా-?!" అన్నాను లాలనగా

"ఆంటెవరు- మీ కాలేజి కుర్ర వచ్చి పోళ్ళు-" ఏదో చదువుతుంటే నల్లికుట్టి పడినట్టనిపించింది

"ఆ!-" అన్నాను అప్రయత్నంగా.

"మీలాటి మంచోళ్ళు తప్పుతే కాలా మంది కాలేజి కుర్రోళ్ళు పడిమణుగు లంటేను, హోటలు కారియర్లు తెచ్చే ఆడంగులంటేను ఇంటి ఆడోళ్ళు అనుకుంటారు-"

ఒక్కమాటలో చెప్పాలంటే సమాజపు విద్యార్థి సమాజంలో కుళ్ళును కడిగేసింది. పైకి అనుకోని భయంకర సత్యాన్ని బయటపెట్టింది

'మీలాటి మంచోళ్ళు-' అంటేసే నెటువంటి వాడనో అర్థంకాలేదు.

"మీగడికి ఎదురుగా వుంటాడే-ఆయన-

యదవ పచ్చికొడుపుప్రపంచాన్ని ముట్టుకునేందుకే చూస్తాడు ఎప్పుడూ చేతిలో మైనవుంటే పడలాక్కుంటాడు ఊడు ప్రేటే తిప్పుకొంటు రోడ్డు రెమ్మలాగా మంచుటాడు. ఏ ఇత్తంలో ముఖయ టుకుపోతాడి. తలుపులేసిపూడు-అంటాడు తమ్ముమెదులు లోపలనే నిలబడి అదేం రోగమో ఎప్పుడూ డాయడిరోసే వుం మిగతా రేపటి రోజు)

సుస్వాగతం!

హైదరాబాద్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌లో

మా "కాశ్మీర్ బిల్లీ"

అగ్గిపెట్టెలను కొని విలువైన బహుమతులు పొందండి

వెంకటరమణ మాచ్ కంపెనీ

ఖైరతాబాద్ - హైదరాబాద్-4

జూపిటర్

రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్

1-7-178, బాగాయం, హైదరాబాద్

ఫ్యాక్టరీ: పి-28 జనతా నగర్

ఫోన్లు: 35942, 39039

ధనం

మీ ఖాళీ సమయాలలో సంపాదించండి

మీకు అదనంగా డబ్బుకావలసి ఉండి ఖాళీసమయం ఉంటే వినియోగానికి పద అవకాశం! మా చిట్ ఫండ్ పథకంలో సభ్యులను చేర్చి, పుష్కలంగా కమిషన్ పొందడంద్వారా మీ ఖాళీ సమయాన్ని వినియోగపరచుకోండి.

ఇప్పటికే మీరు మా పథకంలో చేరి, మీకు మీరే యజమానులు స్వేచ్ఛగా రిప్రజెంటేటివ్‌గా మీకు పూర్తిగా తీరిక ఉన్నప్పుడే పనిచేసుకోవచ్చు.

ఈ క్రింద పేర్కొన్న ఆఫీసును సంప్రదించండి.

దయచేసి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపవద్దు

పూర్ణదర్శి

చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

ఆబిడ్ సెంటర్, హైదరాబాద్-1

ఫోన్: 46225

(KIRON)

భారతదేశమంతటి నుండియు వచ్చిన అయాచితమైన యోగ్యతా పత్రములు ఇలా తెలుపుచున్నవి

ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు పనుచిగుళ్ల బాధలను దంత క్షయమును నిలుపును

పనుచిగుళ్ల బాధలను, దంతక్షయమును నిలుపుటలో ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు యొక్క అద్భుతమైన ఫలితమును యువకులు, వృద్ధులుకూడ ప్రశంసించుచున్నారు.

ఈ క్రింద యోగ్యతా పత్రములను కాపీ పేపర్స్ అంక్ కం., లిమిటెడ్‌వారి ఆఫీసులోనైనా చూడవచ్చును.

వారు ఏమి చెప్పుచున్నారో చదవండి

"అది నాకు ఏమి మేలు చేసినదో వ్యక్తంగా చూచినప్పటి నుండియు నా కుటుంబములో అందరూ ఇప్పుడు ఫోర్‌హాన్స్‌నే వాడుచున్నారు. ఆరోజులు మంచు నేను పళ్ళ నొప్పులు, పనుచిగుళ్ల బాధలవల్ల ఎదుకొగిన అనవస్థ పడ్డాను. ఇప్పుడు, ఫోర్‌హాన్స్ వల్లనే నా పళ్లు తెల్లగాను, దృఢంగాను వున్నవి మరియు నా పనుచిగుళ్లు ఆరోగ్యవంతంగా వున్నవి. ఇప్పటికి కొన్ని సంవత్సరములనుండి నాకు పనుచిగుళ్లు లేవు. ధన్యవాదము! నేను మరి యొక టూత్‌పేస్టును వాడుటకు కలలోనైనా తలపెట్టను."

జి. ఎస్. రిడ్డి.

నాకు అధిక శక్తి కలిగిన వయస్సు నుండియు ఫోర్‌హాన్స్‌ను వాడుచున్నాను. నిజంగా, కనుందారి, దానివి రోజూ వాడుచున్నందులకు నా కలిదనుభవించి, వారసత్వంగా దాని దివ్యమైన గుణమును తెలుసుకున్నాను. పెరగుచుంటే నా వళ్లను చూపుడు నాకెంతో వరకా. ముఖ్యంగా ఏకశెగక, అనుగుణ్యంగా రోజూ ఫోర్‌హాన్స్ వాడుచుండుట వల్లనే అని అనుకున్నవని కొత్తగా వళ్ళాడుతుంటవచ్చు.

జి. ఎస్. శంకర్రావు

నా పళ్లు అన్ని పీకించు కుందామని నేను నిశ్చయించుకున్నాను. కాని అవి ఎంతో మంచి పళ్లు. ఇరుకు మాత్రమే పాడయాయి. అప్పుడు ఫోర్‌హాన్స్‌ను గురించి చదివాను. తక్షణము ఒక బ్యాచ్ కొని నా ఆరుగురు పళ్లను రోజుకు మూడుసార్లు నేను మృదువుగా రుద్దుచుంటిని. త్వరలోనే, అవి గట్టిపడడం ప్రారంభించాయి. ఇప్పుడు, నేను ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టును నిత్యమునుపాడుట నారంభిస్తాను. నా పెంపుడు పిల్లలకు పళ్ళను మీరు చూడవలయును.

ఆర్. డి. పొంబాయి.

ఫోర్‌హాన్స్ దంత వైద్యునిచే తయారు చేయబడిన టూత్‌పేస్టు

ఉచితం "CARE OF THE TEETH AND GUMS" అనే రంగుల చిన్న పుస్తకము

దంత సంరక్షణ గురించి చిన్న పరిచయ పుస్తకము ఒక ప్రతి మీకు కావలసిన యెడల (తపాలా ఖర్చుల నిమిత్తం) 10 పైసలు పంపండి. ఫోర్. Z. 6. పేపర్స్ కెంబర్ సర్వీసెస్ బ్యూరో, పోస్టు బ్యాగ్ నం. 10031, బొంబాయి-1.

పేరు.....

చిరునామా.....

మీ ప్రశ్నకు జవాబు

1. నక్క ఇబ్రాహీంబారి. రామాయంపేట: బాగలదు.
2. హ. వెం రవీంద్రబాధ్, రామాయంపేట: కాలేజీ చదువు పూర్తిచేయగలరు
3. మూర్తి అశోకకుమార్, రామాయంపేట: అవుతారు.
4. డి. శీలావతి హైదరాబాద్: ఒక సంవత్సరంలోగా.
5. డి. ఎస్. ఎస్. మూర్తి, హైదరాబాదు: జూన్ జూలైలలో
6. ఆర్. విఠోబు, కరీంనగర్: ఆగస్టులో
7. గ గంగాధర్, పల్లికొండ: అతి కష్టంమీద నిజమవుతుంనగలరు.
8. పా. శివలింగం, హైదరాబాద్: చదువగలరు
9. ఇం. పార్థకుమార్, విజయవాడ: జూన్‌లోగాని డిసెంబరీ లోగాని
10. భాగ్యమ్మ, హైదరాబాద్: 17వ యేట.
11. జె యాదగిరిరెడ్డి, హైదరాబాద్: వివాహం ఈ సంవత్సరమే కావచ్చును. మీకే కచ్చితంలూ ఉండవు జీవిత

ఒకే బాట-ఒకే గమ్యం

(5వ పేజీ తరువాయి)

నై కేగింది. కిటికీలోంచి చీకటి తీవ్రతను ... గాలితెలు ఆమె జ్ఞాపకాలను వేను ... . చాలా పేమకథకు వెళ్లుతున్ని తడుకు వచ్చింది.....

నన్ను ట్రైనింగ్ కాలేజీముందు ఆమె మైదానాలలో ఒక గవర్నమెంటు ఆఫీసులో పనిచేస్తూ వుండేది. తల్లి దండ్రులు చిన్నప్పుడే చనిపోయారు. బాల్యం అనాథాశ్రమంలో గడచింది. ఆ అనాథాశ్రమంలో పున్న ఒక మహిళ శైలూ అంటే విశేషమురాగం యేర్పడింది. ఆమె సహాయంతో శైలూ కష్టపడి గొప్పా ప్రాయటం చదవటం నేర్చుకుంది. ఆకస్మాత్తుగా ఒకరోజు తన కాళ్ల మీద నిల్చోగలవన్న నమ్మకం ఆమెకు తట్టింది.. తను స్వతంత్ర జీవనం గడపాలి. తనకు కట్టుబాటూ, వాటిని ఉల్లంఘించినపుడుపడే శిక్షా వుండకూడదు మెల్లిమెల్లిగా ఆ ఆలోచనలు పరిపక్వం చెంది. దృఢనిశ్చయం యేర్పడింది. ఆత్మవిశ్వాసం మేల్కొంది ఒక రాత్రి, ఒక చీకటి రాత్రి ఆమె అక్కడి నుంచి పారిపోయింది

పన్నెండుయేళ్ల కాలికత శైలూ, ఒకసంపన్న పరివారంలో పనిమనిషిగా కుదిరింది. ఆ యింట్లో పిల్లలతో కలిసి చదువుకునేది. పిల్లల పనులూ, యింటి పనులూ చేసేది, ఆ యింటి యజమాని యిజమానురాలు, శైలూ కుశాగ్రబుద్ధి కర్తవ్య పరాయణతనూ చూసి ముగ్ధులయి పోయారు. అట్లాగే ఆమె జీవితంలో నాలు సంవత్సరాలు గడిచి పోయినయ్. పదహారు సంవత్సరాల వయస్సులో ఆమె స్కూల్ ఫైనల్ పాసయింది. తరువాత ఒక రోజు ధైర్యం చేసి తన యజమానిని తనకి యెక్కడయినా ఉద్యోగం చూసి పెట్టమని కోరింది. ఆమె యీ యాచన వురికే పోలేదు. కొన్నిదినాల తర్వాత ఆమెకి హైదరాబాదులో ఉద్యోగం దొరికింది

హైదరాబాదు.....అనుకు ఆమె అప్పుడు మొదటిసారిగా హైదరాబాదు వచ్చింది. ఆఫీసులో టైపిస్టుగా పున్న మిస్ శైలజాదేవికి, తాను చదువుకున్న యే గొప్పింటి అమ్మాయికి తీసిపోనని అన్పించింది. తనకి రూపం, గుణం, బుద్ధి, ఆపదకు యెదుర్కొనే ధైర్యం, అన్నీ వున్నాయి. కాని తన తల మీద అప్యాయంగా చేయి వుంచి ఆదరించే అండ తనకు లేదు. అందుకే పురుషుల నుండి యెప్పుడూ దూరంగా పారిపోయేది పురుషుల సామీప్యత తను జీవితంలో సాధించిన వాటిని భంగం చేస్తుందేమో అనే భయం ఆమె మనస్సులో యెప్పుడూ వుంటూ వుండేది

యౌవనంలోని ప్రథమ పోపావంలో మనస్సులోని కోరికలు, సాధన అనబడే పుష్పాలను కోరి జీవితం యొక్క పథచారిలో నిలబడి శైలూ ఆలోచిస్తూ వుండేది..... .....''నేను యెవరి పాణిని గ్రహించబోతున్నానో....''అని అనుకున్నపుడు ఆమె కన్నుల యెదుట ఒక వ్యక్తి ముఖం గోచరించేది. ఒక స్వప్నం లాంటిది ఆమెకి కన్పించేది. శంకర్ తనవాడు. ఒక దగ్గరే పనిచేయటం వల్ల పాన్నిహిత్యం పెంచాంది దగ్గర వారయారు. తనకు తెలియకుండానే శైలూ అతనిని తన మనోపింహాసం మీద అసీనుణ్ణి చేసింది. అతనిని గూర్చిన పూహాలే యెప్పుడూ అనుక్షణం తన మనస్సుమీదా, మేధస్సు మీదా. అతనే వ్యాపించివుండేవాడు. దానికారణంగా ఆమె హృదయం అప్పుడప్పుడు దెబ్బ తిన్నట్లు అయినా, శంకర్ పట్ల ప్రేమ మరింత దృఢతరమయేది, ఆమెకి ఒక యుక్తి తోచింది. శంకర్ ని ట్యూటర్ గా పెట్టుకుని తనెందుకు యింటర్ మీడియట్ పరీక్షకి చదవ గూడదూ శంకర్ వొప్పుకున్నాడు. అతనికి డబ్బు అవసరత వుంది. శైలూ తన స్వప్నం, వాస్తవంగా మారిందని ఆనందించింది.

* * *

అతను చదువు చెప్పేందుకు వచ్చేవాడు. శైలూకి చదువు కేవలం ఒక మిష మాత్రమే దాని ద్వారా శంకర్ సామీప్యాన్ని పొందటమే ఆమెధ్యేయం. చదువు చెప్పుతూ: చెప్పుతూ ఒక్కొక్కప్పుడు అతను గట్టిగా కోప్పడేవాడు. "నీది యెటువంటి మట్టి బుర్రో తెలియటంలేదు, చదవటం యిష్టం లేకపోతే అనవసరంగా డబ్బెందుకని అట్లా పారేసుకుంటావ్? "అని అతను తిట్టేటట్లో గూడా యెంత ఆత్మీయతవుందో అతను అట్లా జీవితాంతం తిట్టూవుంటే యెంత బాగుండును, అన్పించేది శైలూకి. అతను అట్లా కోప్పడుతూ వుంటే, జ్ఞాపకం వుండిపోతే నేనేం చేసేదీ? మళ్ళీ యింకొకసారి చెప్పండి. అనేది. అతను మళ్ళీ బోధించేవాడు. ఆమె మళ్ళ మరిచిపోయేది. అట్లాసాగేది వాళ్ళ చదువు.

ఒకరోజు చదువు చెప్తూచెప్తూ శంకర్ హఠాత్తుగా "శైలూ అయితన వొక్క పనికియ్. పెంటపి పెళ్ళి చేసేటట్లో" అన్నాడు శైలూకింకర్థ వ్యక్తా మూగ అయి, శంకర్ కళ్ళలోని భావ చదవటానికి ప్రయాస పడూవుంది అక్కడ యేముందని అనలుచదవటానికి నిరాశతో కృంగిపోతూ "పెళ్ళి చేసుకోవా, దేనితో గొడవతోనా నాకి ప్రపంచంలో యెవరున్నారని? యిదాళ చచ్చిపోతే నిన్ను పారేసే దిక్కు గూడా లేదు." అంటి శంకం. గంభీరతా విశ్వాసమూ కూడుకున్న సర్వంతో, "ఇట్లా యెందు కనుకుంటావ్? ఎవరు యెందుకు లేరూ నీకుసేవ లేదూ, నువ్వంత వంబంధపడుట లేని నేనుపొవ్వుకుంటాను కాని నీ బాధ్యాన్ని కాపాడేందుకు నేను ఖర్చాను" అన్నాడు. శైలూకి పీకలు ఎక్కడ కోపం ప్రదర్శించి, శైలూ మాట్లు సుఖదమయిన సుందర స్వాప్నిక కల్పనతో మునిగిపోయింది.

ఏకాంతంలో వున్నప్పుడు శైలూ తనలో తనే ప్రశ్నించుకుంటుంది. శంకర్ యెదో చెప్పానుకుంటున్నాడు కదూ. అందుకనే వెళ్ళిపోతూ మాట మాటికి శైలూ, అయితే యిదానే వెళ్ళేదా? అంటూవుంటాడు." అతను వెళ్ళిపోతాడు శైలూ అతన్ని అపాలనుకుంటుంది. కాని అపలేక పోతుంది నెపనిగ్గు అతనిముందే ముసుకుకు వస్తుంది శైలూ చెవులు ఇంగ్లీష్ ప్రోత్తలోని యెక్స్ట్రా నేషన్స్ గాని జూలియస్ సీజర్ చిత్రణగాని, విశాలని కోరుకోవు. అని శంకర్ వోటినుండి శంకర్ మనస్సులోని మాట యెదయితే అతను మాటలు దొరకక్క చెప్పకుండా ఆగి పోతాడో, అది విశాలని కాచుకుని వుంటాయ్.

* * *

ఆరోజు శంకర్ తొందరగావచ్చాడు ఏదో వేరే పనివుండి వుంటుంది. ఆరోజు చదవకుండా కబుర్లతో కాలక్షేపం చేయాలని నిశ్చయించుకుంది. పరీక్షలు యింకా నల రోజుల్లో నేమొదలవుతాయ్ అయితే పట్టు కేం? పరీక్షలు ప్రతి సంవత్సరం వస్తాయి. కాని యీ సుఖ దక్షణాలు. జీవితానికి చైతన్యం కల్గించే ఉడాలు మళ్ళ మళ్ళీరావు.కాలం యెపరి కోపమూ నిరీక్షిస్తూ కూర్చోదు కాని కాలంకోసం కాచు కూర్చునేవారు మట్టుకు జీవితపు పరుగులో అందరికంటే వెనుకగా వుండిపోతారు.

అయితే శంకర్ వచ్చాడు. పుచాసీ వంగా, పరధ్యానంగా వున్నాడు. ఒక వేళ రాత్రి పరిగా నిద్రపోలేదేమో' శైలూను చూస్తూనే, "నీలో ఉన్న ఆకర్షణ ఏమిటో నాకు తెలియదు కాని నీ దగ్గరికి రాగానే నాకు జీవితంలో ఏ కోరికా, ఏ దుఃఖమూ లేనట్లు అన్పిస్తుంది. జీవితంలో ప్రతిరోజూ యెంతో మంది పరిచితుల అపరిచితుల ముఖాలు చూస్తూ వుంటాం. కాని యిప్పుడు నీలాగా యేకొద్ది మందో మట్టుకు మన అంతరాత్మలవరకూ చేరుతూవుంటారు. మనం జీవితాంతం యిలాగే వొకరిసుఖ దుఃఖాలతో వొకరం తోడునీడగా వుంటూ, నిజమయిన స్నేహితులుగా వుండగలమా"అన్నాడు శంకర్.

శైలూ అతని తనను ప్రేమిస్తున్నాడని విశ్వయించుకుంది. ఆమె అతని అంతరాత్మలో చోటు చేసుకుంది. నిగ్గు తెరలు విడిపోయినయ్ "స్త్రీ పురుషుల మధ్య స్నేహాన్ని సమాజం వొప్పుకోదు మాతాసుతలు, సోదరీ సోదరులు పితాసుతలు, పతి పత్నీ-వీరే కలిసి వుండటానికి వీలు పడుతుంది. అంతేకాని..... వొక స్త్రీ పరాయి పురుషుడితో.... శంకర్ చిన్నపిల్లాడిలా మాటలమధ్యలో అందుకుని, యిద్దరు పురుషులు పరస్పరంగా స్నేహాన్నికల్గి వుండ కల్గినప్పుడు స్త్రీ పురుషు లెందుకట్లా వుండకూడదూ జీవితంలో 'సెక్స్' మట్టుకే సర్వస్వం కాదు. మన ఆలోచనకీ, ఆదర్శాలకీ గూడా కొంత విలువవుంది" అన్నాడు.

స్త్రీని స్త్రీ, పురుషుడు పురుషుణ్ణి మోహించలేరనీ, ఆకర్షణ యెప్పుడూ "అపొజిట్ సెక్స్"లోనే వుంటుందనీ అశయాలూ, ఆదర్శాలూ యెంత పున్నత మయినవి అయినప్పటికీ. సమాజం వాటి విలువ సెక్స్‌ని ఆధారంగా తీసుకునే కొలుస్తుందనీ — యితనికి ఎట్లా చెప్పాలో శైలూకి అర్థంకాలేదు "సమాజం వొప్పుకోదు. మనుష్యులూ, సంఘం అన్నీ గుర్తిడవే, ఏ సమాజాని కైతే మీరందరూ తల వొగ్గుతారో, ఆ సమాజంయొక్క ప్రతిఅంగం కుళ్ళుతో నిండుకున్నదే. అక్కడ పాపపు నీడలో పుణ్యం మరుగున పడిపోతుంది ఆ సమాజం వొంటరి వారిని నిరాశ్రయులను కూలదోస్తుంది. క్రింద పడివారిని యింకా కృంగ తొక్కుతుంది. కాని యెప్పుడూవైకి లేవనెత్తదు. అక్కడ వాస్తవికత కంటే ఆదర్శాలు యెక్కువ అందలు యెక్కువ. మన మనస్సు పవిత్రంగా వుంటె సమాజానికి ప్రపంచానికి భయపడవలిసిన అవసరంయేవుందీ?" శంకర్ పూపిరి తిప్పుకోకుండా మాట్లాడాడు.

ఒక స్త్రీ, పురుషుడి నుండి ఏ మాట అయితే వింటూ వచ్చిందో, అది యీనాడు శైలూ చెవుల దాకా వచ్చి నింది. చివరకి ఎంతవరకని తన అంతరాంతరాల్లో చెలరేగుతున్న తుఫానును తను దాచివుంచగలదు? అందులోనూ తన సర్వస్వంగా యెంచుకున్న వ్యక్తి ముందర! చివరకి ఆమె సిగ్గును వెనుకకు నట్టింది. "శంకర్ నీవు పురుషుడివి. చాలా ఉన్నత మయిన వాడివి. దేవుడు లాంటి వాడివి. నీ ఆత్మకు యెంత ప్రజల మయినదీ అంటే దుర్జనత్వం దానిని సమీపించను గూడా అదేమో అనిపిస్తుంది. కాని నేనొక అతిసాధారణ స్త్రీని—పరిస్థితుల మధ్యలో చిక్కుకుపోయిన వొక సామాన్యంటి దానిని సహాయం దొరికితే తీరాన్ని చేరవచ్చు. లేకపోతేమునిగిపోవటందానిభాగ్యంలో వుండనే వుంది. నేను దుర్బలత్వానికి మంచి నిదర్శనాన్ని. ప్రత్యక్షంగా పురుషులరుండి నేను యెంత దూరంగా వుంటానో, ప్రత్యక్షంగా నా మనస్సు వారిపైన ఏ అంతగా పనిగడుతుంది నీ మీద నాకు నమ్మకం వుంది. కాని నేనంటే నాకు భయం. నీ పెందుకు అర్థం చేసుకోవు? నీవెందుకు అంతశిలామూర్తి లావుంటావు?" — "తర్వాత మాటలు కన్నీటిలో మునిగి పోయినయ్. శైలూ మాట్లాడలేక పోయింది "ఛీ పిచ్చి దానా అలా చిన్నపిల్లలా ఏడుస్తారా ఎక్కడయినా, నువ్వు వ్యక్తంగా రాలివి. నేను అనను.... కాని.... శంకర్. తప్పు నీ మీద నీకు నమ్మకం లేదు. నీ మీద నీకు నమ్మకం లేదు. నీ మీద నీకు నమ్మకం లేదు.